# GLOVILL FOUNDATION

(Section 8 Company)

"Reinvent and Rebuild the Village Ecosystem"
One Village at a Time

> *"If people start living in villages, the life span of people will increase, But if educated people start living in villages, the villages as well as Agriculture will get developed with a scientific approach. This is what India wants now."*
>
> **- SWAMI VIVEKANANDA, GLOBAL MONK**

**వడమాలపేట మండలంలోని గ్రామాలకు చెందిన యువతకు శుభాభినందనలు...**

**వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలోని కార్యకలాపాలలో యువత పాత్రకు సంబంధించిన అంశాలను గురించి చర్చించడానికి మరియు మీ అమూల్యమైన ఆలోచనలను పంచుకోవడానికి గ్లోవిల్ ఫౌండేషన్ (సెక్షన్ 8 కంపెనీ) (GloVill Foundation (Sec 8 Company )) మిమ్మల్ని సంప్రదించాలనుకుంటున్నది. ఈ ఫౌండేషన్ భారత కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా నమోదు చేయబడిన ఒక సంస్థ.**

**భారతీయ యువతగా మీరు తెలుసుకోవలసిన మరియు భారతదేశ వ్యవసాయరంగంలో జరుగుతున్న కొన్ని పరిణామాలు :**

1. భారతదేశంలో రైతుల సగటు వయస్సు 60-65 సంవత్సరాలు.

2. ఎన్.ఎస్.ఎస్.ఓ.వారి లెక్కల ప్రకారం భారతదేశంలో ఒక సామాన్య రైతు సగటు వ్యవసాయ ఆదాయం నెలకు సుమారు 10,218 రూపాయలు మాత్రమే.

3. గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ కూలీలు ఇతర పనులలో ఆసక్తి కలిగి ఉండడం వలన, వ్యవసాయ పనులు చేయడానికి తగినంత మంది కూలీలు దొరకడం లేదు. అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన ఖర్చులు కూడా విపరీతంగా పెరిగిపోవడం ప్రతిచోటా సర్వ సాధారణమైన విషయంగా మారింది.

4. ప్రతి గ్రామంలో వ్యవసాయ భూమి రియల్ ఎస్టేట్ (Real Estate) రంగానికి మళ్ళించబడుతున్నది.

5. సాయినాథ్ కమిటీ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం ప్రతిరోజు 2000 మంది వ్యవసాయ ఆధారిత వర్గాలు తగ్గుతున్నాయి.

> *"The future of India lies in its villages."*
>
> **- MAHATMA GANDHI**

**పైన పేర్కొన్న అంశాల యొక్క లోతైన పరిశీలన మరియు దత్తాంశాల ఆధారంగా (Research & Insights) గ్లోవిల్ ఫౌండేషన్కు సంబంధించిన పరిశోధనా ప్రతినిధులు కొన్ని ముఖ్య ప్రతిపాదనలతో మీ ముందుకు రావడం జరుగుతున్నది. మా ప్రతిపాదనల పట్ల ఆసక్తిగల యువతతో చర్చించదలిచిన కొన్ని ముఖ్య అంశాలు :**

- వ్యవసాయ రంగంలో నేటి యువతను ఏ విధంగా భాగస్వాములను చేయాలి.
- "వ్యవసాయ రంగం మరియు గ్రామీణాభివృద్ధిలో యువత" అనే అంశంపై ఒక విధాన పత్రాన్ని (Policy Paper) ఏ విధంగా రూపొందించాలి.
- వ్యవసాయాన్ని వృత్తిగా మార్చుకోవాలనుకునే యువతకు ఏ విధమైన ప్రోత్సహకాలు(Stipend) కల్పించాలి.
- వ్యవసాయం రంగంలో యువతకు సంబంధించిన సమయాన్ని/జ్ఞానాన్ని/నైపుణ్యాన్ని పెట్టుబడిగా పెట్టడం ద్వారా, వ్యవసాయ మరియ అనుబంధ రంగాల వృత్తిలో లక్ష్యాలను చేరుకోవాలనుకుంటున్న యువత యొక్క అవగాహనను/ కలలను ఏ విధంగా అర్థం చేసుకోవాలి.

- ప్రస్తుతం అందుబాటులో ఉన్న వృత్తిపరమైన పోకడలు (Career)ను అనుసరిస్తూ నేటి యువత కూడా వారి నైపుణ్య పరిజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఏ విధమైన అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవడం.

- వ్యవసాయ రంగాన్ని ఐటీ సేవలతో కలిపి ఒక వృత్తిగా(Agricultural & Allied Activities as a Career) ఏ విధంగా రూపొందించాలి.

- FPO (Farmers Produce Organisation) ను ఏర్పరచి దానిని ఒక వృత్తిపరమైన సంస్థగా ఏ విధంగా అమలు చేయాలి.

- Organic Mandya (One Acre One Lakh per month) వంటి పని నమూనాల గురించి మరియు భారతదేశంలో గల ఇతర ప్రగతిశీల యువ రైతుల(Progressive Young Farmers)తో చర్చించడం.

- వ్యవసాయ రంగానికి సంబంధించిన చిన్నతరహా సంస్థల(Food Processing Unit)ను ఏర్పాటు డానికి, అదేవిధంగా యువరైతులను గ్రామీణ పారిశ్రామికవేత్త (Rural Entrepreneurs)లుగా తయారు చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది.

- యువతను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా (Agri-Entrepreneurs) తయారు చేయడం (ఒక యువరైతు తాను పండించిన పంటను తానే మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా మరింత అభ్యున్నతి సాధించే విధంగా)

- వ్యవసాయ రంగంలోకి ప్రవేశించాలనే ఆసక్తి కలిగి ఉన్న యువతకు స్టైపెండ్(Stipend)/ ప్రోత్సాహకాలు అందించడం.

**గ్లోవిల్ ఫౌండేషన్ చేసిన ప్రతిపాదనలు నచ్చి, మాతో కలిసి పనిచేయాలనుకునే యువతకు కొన్ని నిర్దేశాలు నిర్ణయించడం జరిగింద**

- గ్లోవిల్ ఫౌండేషన్ ద్వారా ప్రారంభించబడుతున్న ఈ మహత్తర కార్యక్రమం ప్రస్తుతం వడమాలపేట మండలానికి మాత్రమే పరిమితం చేయబడుతున్నది. రాబోయే రోజులలో ఈ కార్యక్రమాన్ని మరిన్ని మండలాలకు విస్తరించాలని సంకల్పించాము.

- ఈ కార్యక్రమానికి 20 నుండి 35 సంవత్సరాల మధ్య యువత మాత్రమే అర్హులు. వీరు ఏదైనా కోర్సును అభ్యసిస్తున్న వారు లేదా పూర్తి చేసినవారు, అదే విధంగా Work From Home ద్వారా ఐ.టి. కంపెనీలో (IT/ITES) ఉద్యోగం చేస్తూ వ్యవసాయ రంగంలో (To make Agriculture and allied activities as Career)పనిచేయాలనే ఆసక్తి గల అభ్యర్థులు కూడా ఈ కార్యక్రమానికి అర్హులే.

- ఉదా : బీటెక్/డిగ్రీ చదువుతూ వ్యవసాయ రంగం మీద ఆసక్తి ఉండి తగిన సమయం కేటాయించగలిగిన వారు, లేదా ఏదైనా ఉద్యోగం చేస్తూ వ్యవసాయ రంగం మీద ఆసక్తి కలిగి తగిన సమయం కేటాయించగలిగిన వారు, నిరుద్యోగ యువత మొదలైన వారెవరైనా సరే ఈ కార్యక్రమంలో చేరడానికి అర్హులే.

**పైన తెలిపిన ప్రతిపాదన మీకు సరైనదనిపిస్తే అతి త్వరలో మీతో చర్చించడానికి / మీ ఆలోచనలను పంచుకోవడానికి, మిమ్మల్ని సంప్రదించడానికి గ్లోవిల్ ఫౌండేషన్ (GloVill Foundation) సిద్ధంగా ఉన్నది.**

దీనికి గాను ఆసక్తి కలిగిన వారు దిగువ తెలిపిన వివరాలతో సంక్షిప్త సందేశం +91 7816011578(SMS) పంపించగలరు

పేరు:

వయస్సు :

మొబైల్ నంబర్:

ఇ-మెయిల్:

గ్రామం పేరు:

విద్య ( అభ్యసిస్తున్నది / పూర్తి చేసింది):

> *“If agriculture goes wrong, nothing else will have a chance to go right in the country.”*
>
> - M. S. SWAMINATHAN, FATHER OF GREEN REVOLUTION


**Corporate Office :**
27th Cross, Jayanagar, Bengaluru, Karnataka
+91 78160 11578
noothan@glovillfoundation.org
Glovillfoundation.org